# రైల్వే కోడూరు లో మహిళల ఉచిత బస్సులు ప్రారంభోత్సవం లో ప్రభుత్వ విప్ ,అరవ. శ్రీధర్

- కుడా చైర్మన్.రూపానందరెడ్డి
- ఆర్. టి. సి, సి. ఓ. ఎస్. కె. శ్రీహరి

**రైల్వే కోడూరు జన సముద్రం, న్యూస్ ఆగస్టు 15**

ఆంధ్ర ప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పాత బస్టాండు ప్రాంగణం లో మహిళలకు ఉచిత బస్సులు సౌకర్యం కు నూతన బస్సులను ప్రారంభించి మహిళలను బస్సులలో ప్రయాణం చాలా సౌకర్యవంతమైందని మహిళలతో రైల్వే కోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరవ .శ్రీధర్ ,కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా.రూపానందరెడ్డి ఆర్టీసీ కడప జోనల్ వర్క్ షాప్ సి. ఓ. ఎస్, కె. హరి, రైల్వే కోడూరు డి ఎల్ డి ఓ నరసింహమూర్తి ఎంపీడీవో నాగార్జున రైల్వే కోడూరుమండలంతాసిల్దార్,మరియుఏ.పీ.ఎస్.ఆర్టీసీ రాజంపేట విభాగం అసిస్టెంట్ మేనేజర్ ప్రమీల రాణి, ఎంతోమంది రాజకీయ ప్రముఖులు, మహిళ నాయకులు , భారీగా మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమం ఆర్గనైజర్ మరియు డెకరేషన్ ఏపీఎస్ఆర్టీసీ విభాగం నుండి ఏ పీ పీటీడీ డీ ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రమణ్యం స్వామిప్రత్యేకమహిళలఉచితబస్సులప్రారంభోత్సవం లోభాగంగా ప్రత్యేకంగా బస్సులను అలంకరించారు. బస్సుల ప్రారంభోత్సవానికి రైల్వే కోడూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న మహిళలు భారీగా పాల్గొని ప్రారంభోత్సవం విజయవంతం చేశారు.



# దండేపల్లి గ్రామ శివారులో పేకాట రాయుళ్లు అరెస్ట్.

## ఐదుగురిని అదుపులోకి తీసుకున్న ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్.

**జనసముద్రం న్యూస్ 15 ఆగస్ట్ 2025 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండలం లో శుక్రవారం రోజున దండేపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న ఎల్కతుర్తి ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ తమ సిబ్బందితో సాయంత్రం నాలుగున్నర సమయానికి అక్కడికి చేరుకొని తీటకుంట కట్టపైన ఐదుగురు వ్యక్తులు ఆడుతూ కనిపించారు వివరాలు ఎల్ల బోయిన రాజు తండ్రి చిన్న మల్లయ్య వయసు 38 సంవత్సరాలు గ్రామం దండేపల్లి,ఎల్ల బోయిన శ్రీనివాస్ తండ్రి రాజయ్య గ్రామం దండేపల్లి,పట్టెం రాజు తండ్రి సమ్మయ్య గ్రామం దండేపల్లి,లోకిని భద్రయ్య తండ్రి, దుర్గయ్య గ్రామం దండేపల్లి,చిలుక దేవేందర్ తండ్రి రాజయ్య గ్రామం దండపల్లి వారి



వద్ద నుండి 9055 నగదు రూపాయలు మూడు సెల్ ఫోన్లు రెండు టూ వీలర్స్ 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు పేకాట ఆడిన అయిదుగురు



వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నారు. ఈట్టి దాడిలో ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ బి విట్టల్ రావు,పిసిలుభాస్కర్రెడ్డి,సుమన్, అఖిల్ పాల్గొన్నారు.

# ఘట్కేసర్ లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## -జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాలు యాదవ్





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.15) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్ యాదవ్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ లోని డా.అంబేద్కర్ విగ్రహం ఎదురుగా జాతీయజెండాఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్లు కడపోల్ల మల్లేష్,కుతాడి రవీందర్,జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు ముదిరాజ్,రైతు సమన్వయ కమిటీ ఘట్కేసర్ మండల మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి,సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి రెహ్మాన్,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫరూక్,యూత్ ప్రెసిడెంట్ బొక్క సంజీవ రెడ్డి,బి బ్లాక్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్ కుమార్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మేకల దాసు,మైనారిటీ సెల్ సీనియర్ నాయకులు ఖయ్యాం భాయ్,మైనారిటీ సెల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ అష్రఫ్ అలీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుకెనర్సింగ్‌రావ్,బొక్కసత్తిరెడ్డి,విజయ్, నాయకులు కడపోల్ల రాజు,సుధాకర్,సల్మాన్ రాజ్, తోక బాలయ్య,మధు,రమేశ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితకు వెన్నుదన్ను స్త్రీ శక్తి పథకం..!

- 90 శాతం హామీలన్నీ నెరవేర్చాం..!
- ఆర్థిక సంక్షేమానికి ఊతం సూపర్ సిక్స్..!
- ఉచిత బస్ ప్రయాణం ప్రారంభోత్సవంలో జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల , ఆగష్టు 15 :**

మహిళా సాధికారితకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు సూపర్ సిక్స్ హామీల్లో కీలక పథకమైన మహిళాలందరికీ ఉచిత బస్ ప్రయాణం - స్త్రీ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. అనంతరం బస్ లో ప్రయాణిస్తున్న మహిళలకు ఉచిత బస్ ప్రయాణానికి సంబంధించిన టికెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థిక లోటులో ఉండి, ఇబ్బందుల్లో ఉన్నా, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోందని పేర్కొన్నారు. ఉచిత బస్ ప్రయాణం ద్వారా ప్రభుత్వానికి రూ. 1297 కోట్లు భారం పడుతున్నప్పుటికీ, మహిళలకు ఆర్థిక ఊతం అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ పథకాన్ని అమలు చేశారని ఆయన పేర్కొన్నారు.

**90 శాతం హామీలను నెరవేర్చాం..**

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ దాదాపు 90 శాతం మేరకు నెరవేర్చామని ఎమ్మెల్యే జూలకంటి



ఉద్ఘాటించారు. కీలక పథకాలైనా తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలెండర్లు, అన్నదాత సుఖీభవ, యువతకు ఉపాధి వంటి పథకాలు ఇప్పటీకే కార్యరూపం దాల్చి.. ప్రజలను ఎంతగానో ఆదుకుంటున్నాయని ఆయన వివరించారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ మూకలు బురద జల్లుతున్నాయని ఆరోపించారు.

**ఆర్థిక సంక్షేమానికి ఊతం సూపర్ సిక్స్..!**

ఆర్థిక సంక్షేమానికి ఊతం సూపర్ సిక్స్ పథకాలని ఎమ్మెల్యే జూలకంటి పునరుద్ఘాటించారు. సూపర్ సిక్స్ లోని ప్రతి ఒక్క పథకం ఆర్థిక సంక్షేమానికి మార్గం చూపుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళా సాధికారతకు పెద్దపేట వేస్తూ.. ఉచిత బస్సు ప్రయాణం పథకం వారి ఆర్థిక స్వావలంబనకు ఎంతగానో దోహదపడుతుందని



ఆయన వెల్లడించారు. జగన్ రెడ్డి హయంలో అమలైన పథకాలు సంక్షోభాలకు దారి తీసాయని, తద్వారా రాష్ట్రం తీవ్ర అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆయన విమర్శించారు. ఏడాది కాలంలోనే సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలై, ప్రజలకు వెన్నుదండగా నిలుస్తున్నాయన్నాయన్నారు. ప్రజలకు ఎటువంటి సంక్షేమం అందిస్తే.. వారి యొక్క ఆర్థిక అభివృద్ధి మెరుగుపడుతోందో అటువంటి సంక్షేమ పథకాలనే అందించుటకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు సుపరిపాలన, సంక్షేమం, ప్రాంతాల అభివృద్ధి వంటి వాటిపైనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం బత్తుల వీరాస్వామి, పలువురు ఆర్టీసీ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 15 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ద్వారకాతిరుమల లో మండల్ పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరిగిన జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొని అనంతరం పాఠశాలకు ఇమ్మడి రత్నాజీ సౌజన్యంతో లేటెస్ట్ సౌండ్ సిస్టమ్ ని ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర విశాల సహకార సంఘం చైర్మన్ శ్రీ పోలిన శ్రీనివాసరావు చేతులు మీదుగా పాఠశాల సిబ్బంది కి అందించారు. ఈ కార్యక్రంలో కూటమి నాయకులు, ద్వారకాతిరుమల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 15 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండలం లో సూర్య చంద్రరావుపేటలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. భీమడోలు కి చెందిన మీసాల జగదీష్ 25 ద్వారకా తిరుమలలోని ఒక స్వీట్ షాప్ లొ మేస్త్రి గా పనిచేస్తున్నాడు .మధ్యాహ్నం షాపు నుండి భీమడోలు కు బైక్ పై వెళ్తుండగా ఘటన స్థలం వద్దకు వచ్చేసరికి ముందు వెళ్తున్న టీవీఎస్ ఎక్స్ ఎల్ ను తప్పించే క్రమంలో రోడ్డు మధ్యలోని డివైడర్ ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.

# సొసైటీ బంకు వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సొసైటీ చైర్మన్.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 15 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర విశాల సహకార సంఘం పెట్రోల్ బంక్ వద్ద 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని త్రిసభ్య కమిటీ సభ్యులు మరియు సొసైటీ సిబ్బంది మరియు స్థానిక నాయకులతో కలిసి జెండా ఆవిష్కరణ చేసిన సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్రం అనేది అనేక త్యాగమూర్తుల త్యాగబలం అని ఆయన అన్నార.ఈ కార్యక్రమంలోసొసైటీ డైరెక్టర్ లు లక్కబత్తుల మహేశ్వరి , చిలుకూరి సూర్య కుమారి ,మాజీ సొసైటీ అధ్యక్షులు జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు గంట నాగేశ్వరరావు , మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య, ద్వారక తిరుమల సర్పంచ్ కుంటం స్వర్ణలత , సొసైటీ కార్యదర్శి కిషోర్ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , సీనియర్ నాయకులు ఇమ్మడి రత్నాజీ ,గువ్వల మావుళ్ళు ,అందుగుల రాములు ,గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కోట అంజిబాబు , గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు ,మద్దిపాటి రత్నాజి ,వడ్లమూడి వెంకటేశ్వరరావు , గరిమెళ్ళ రాంబాబు , కొయ్యలముడి రాంబాబు ,కూటమి నాయకులు, రైతులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమల గ్రామ పంచాయతీ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 15 ద్వారక తిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల గ్రామ పంచాయతీ 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులతో మరియు పంచాయతీ సిబ్బంది. సచివాలయం సిబ్బంది కలిసి జండా ఆవిష్కరణ చేసిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఓం ప్రకాష్ మాట్లాడుతూ స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావుల త్యాగాల వల్లే మనకు ఈరోజు స్వేచ్ఛ లభించింది అని ఈ స్వేచ్ఛను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల పంచాయతీ సర్పంచ్ కుంటం స్వర్ణలత , పాతనాటి శేషు, బొండాడ సత్తిబాబు, మొయ్య శివకుమార్, తేలు భరత్, పంచాయతీ ఈవో మరియు స్థానికులు నాయకులు పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


## జెండా ఎగురవేసిన ఎఫ్ ఎస్సిఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (ఆగస్టు 15)**

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పెద్దేముల్ మండల కేంద్రంలో ఎఫ్ఎస్సిఎస్ కార్యాలయ ఆవరణలో జెండాని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారితో పాటు కోట్‌పల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి,డైరెక్టర్ రవిశంకర్, మాజి ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి విద్యాసాగర్,సిబ్బంధి మురళి, ఫయాజ్,పెంటయ్య తధితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలకు ప్రమాదకరంగా మారిన నెమరగోముల బీటీ రోడ్డు





**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.15)జనసముద్రం న్యూస్ :**

బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామం నుండిరాయరావుపేట్,జమీలాపేట్,జియాపల్లిగ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి,నిత్యం రాకపోకలు సాగించే బీటీ రోడ్డు పైకి అకాలవర్షాలకుమట్టి, బురదనీరువచ్చిచేరడంతోవాహనదారులకు,పాదచారుల కు ఇబ్బందికరంగా మారి ప్రమాదాలకు గురి కావడం జరుగుతుంది.

అంతేకాకుండా నెమరగోముల బస్టాండ్ నుండి మూడవ వార్డు వరకు నూతనంగా వేసిన సిసి రోడ్డుకు క్యూరింగ్ గురించి వేసిన గడ్డి వర్షాల కారణంగా చెత్త,బురదల మారి వాహనదారులకు,పాదచారులకుఇబ్బందికరంగా మారింది.

ప్రమాదాలకుగురయ్యేపరిస్థితిఉన్నందునగ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్,గ్రామపంచాయతీ కార్యదర్శి ఈవిషయంపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# జీడిసీసి బ్యాంక్ చైర్మన్ ని కలిసిన బోయిన చిన్న లింగయ్య

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం,ఆగష్టు 15:**

జీడిసిసి బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు ని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం పట్లవీడు గ్రామానికి చెందిన కండ్లకుంట సొసైటీ చైర్మన్ బోయిన చిన్న లింగయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లిఖార్జునరావు చిన్న లింగయ్య కు పూలమాల వేసి శాలువాతో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136